విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 15, డిసెంబర్ 2024

శింగనమల మండలంలో శాంతియుతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర–శింగనమల: మండల వ్యాప్తంగా శింగనమల, నలకం చెరువు, కల్లమడి, తరిమెల, గ్రామాలలో సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు, సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి, శింగనమల శ్రీరంగరాల చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం ఎన్నికల్లో నూతనంగా ప్రెసిడెంట్ గా గార్లదిన్నె సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ శివపురం గ్రామానికి చెందిన పత్ర గొల్ల ఎర్రిస్వామి, సలకంచెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా బాల సంజీవులు, ఉపాధ్యక్షులుగా చిన్న అశ్వర్థమయ్య, కల్లుమడి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఓబుల రాజుదర్శి వేణుగోపాల్, తరిమెల గ్రామానికి చెందిన సాగునీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా చిన్న రాయుడు ఉపాధ్యక్షులుగా దండు లక్ష్మీనారాయణలు ఎన్నికయ్యారు, శింగనమల సాగునీటి సంఘం డైరెక్టర్లుగా చిన్న చౌడప్ప, మొండెం చిన్న స్వామి, నరసింహులు, రామన్న,లు ఎన్నికైనట్లు అధికారులు అధికారిక పత్రాలను అందజేశారు.

నీలి నాలుక టీకాలు వేయించండి

విశాలాంధ్ర–బెలుగుప్ప : మండలం పరిధిలోని రమనేపల్లి గ్రామంలో శనివారం పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ గొర్రెల మందలను పరిశీలించారు. గొర్రెలు అనారోగ్యానికి గురి అవుతున్నాయని కాపర్లు సమాచారం అందించిన వెంటనే పశు వైద్యాధికారి గ్రామం చేరుకొని జీవాలను పరీక్షించి, నీలి నాలుక వ్యాధి లక్షణాలు ఉన్నాయని గుర్తించారు. దీని నివారణకు తప్పని సరిగా టీకాలు తప్పక వేయించాలని సూచించారు. పెదవుల వాపు, నాలుక వాపుఉండి,మేత మేయడం మానేస్తాయి, అధిక జ్వరం ఉంటుందని, చికిత్స అందించకపోతే మరణించే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. పశుసంవర్ధక సహాయకులు విజయ్ కుమార్, అనిల్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర–యాడికి: స్థానిక బుగ్గ రోడ్డు పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అమీనా ఆప్టికల్స్ ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆప్టికల్స్ షోరూం యజమాని సయ్యద్ తెలిపారు. కర్నూలు శాంతిరాం ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేస్తారన్నారు. మరిన్ని వివరాలకై 9030880167ను సంప్రదించాలని కోరారు.

కాలువల అభివృద్ధికి సంఘం కృషి చేయాలి

విశాలాంధ్ర–బొమ్మనహాల్: డిస్ట్రిబ్యూటరీ కాలువలు, చెరు వులు సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్షులు, కమిటీ సభ్యులు కాలువల అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం బొమ్మనహాళ్ మండలంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు, కమిటీ సభ్యులను సాయంత్రం రంగాపురం క్యాంపు టిడిపి నాయకులు గోవింద స్వగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి కాలువల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఐదేళ్లల్లో హెచ్ఎల్సి కాలువలు నిర్వీర్యం అయిపోయిందని అవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో హెచ్ఎల్సి కాలువతో పాటు, చెరువు ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షు కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికా ర్జున, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర–రాప్తాడు: మండలంలోని బుక్కచెర్ల గ్రామానికి చెందిన వ్యక్తి అనుమానాస్పద మృతి కేసును ఛేదించి కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు అనంతపురం రూరల్ డీయస్పీ టి.వెంకటేశ్వర్లు, రాప్తాడు సీఐ శ్రీహర్ష తెలిపారు. బుక్కచెర్ల గ్రామానికి చెందిన లేట్ బి.నల్లపరెడ్డి కుమారుడు పురుషోత్తం రెడ్డి (25)ని అదే గ్రామానికి చెందిన జలగాని నల్లపరెడ్డి గత ఏప్రిల్ 10వ తేదీన సాయంత్రం 04.30 గంటల సమయంలో గ్రామంలోని జలగాని నల్లపరెడ్డి కల్లందొడ్డిలో ఉరి వేసుకొని చనిపోయాడన్నారు. నిందితుడు జలగాని నల్లపరెడ్డి రాప్తాదు పోలీస్ స్టేషనుకు వచ్చి ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేశామన్నారు. రాప్తాడు సీఐ శ్రీహర్ష, సిబ్బంది నిందితుడిని విచారించారన్నారు. నల్లపరెడ్డి మేనల్లుడు పురుషోత్తమ రెడ్డి చాలా రోజుల నుండి చెడు అలవాట్లకు బానిసై, హెచ్ఐవీతో బాధపడుతూ, నిత్యం మద్యం మత్తులో వుండేవాడని, అదేవిధంగా ఇంట్లో ఎలాంటి పనులు చేయకుండా తిరుగుతూ ఏప్రిల్ నెలలో 10వ తేదీన మధ్యాహ్నం ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్నా నా చెల్లెలు కవితతో ఘర్షణ పడి ఆమెను కొట్టడంతో పురుషోత్తంరెడ్డిని చంపాలనుకున్నాడన్నారు మృతుడు మా పశువుల దొడ్డి వైపు వెళ్ళగా, ఇంట్లో ఘర్షణ ఎందుకని అడిగితే నాతో ఘర్షణకు వచ్చాడన్నారు. ఆ సమయంలో మృతుని చెంపపై గట్టిగా కొట్టగా పశువులపాక కోసం నాటిన ఇనప పైపుకు కొట్టుకొని కిందపడిపోయాడన్నారు. మృతున్ని చంపేయాలని, చీరగుడ్డతో అతని మెడకు ఉరి బిగించి చంపానని ఒప్పుకున్నాడన్నారు. శుక్రవారం నిందితుణ్ణి అరెస్టు చేసి రిమాండుకు పంపామన్నారు. నిందితున్ని పట్టుకున్న సీఐ టీవీ శ్రీహర్ష, పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లాల్‌ప్రసాద్, పీసీలు రామచంద్ర, భాస్కర్, శివశంకర్ రెడ్డిను ఎస్పీ జగదీష్ ప్రశంచారు.

16 నుంచి సెమీకండక్టర్‌పై సదస్సు

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 16 నుండి 21 వరకు జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) "ఏఐ ఇంటిగ్రేటెడ్ నెక్స్ట్ జనరేషన్ సెమీకండక్టర్ డివైసెస్" జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. అనంతరం పోస్టరును విడుదల చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, అన్వయంపై లోతైన అవగాహన కల్పిస్తామని చెప్పారు.

సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర–శెట్టూరు: మండలంలో ఐదు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి తాహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి తెలిపారు. శనివారం మండలంలో సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు ఐదు గ్రామపంచాయతీలో అధ్యక్షుడులు వన్నూర్ రెడ్డి, సుబ్బరాయుడు, రాజన్న, అజయ్ కుమార్, కురువ తిమ్మయ్య, ఉపాధ్యక్షులుగా నిజవల్లి లింగమయ్య వెంకటరమణప్ప, విరుపాక్షి రామప్ప, గొల్ల కరియప్ప, ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

మెగా జాబ్ మేళా నిరుద్యోగులు ఉపయోగించుకోవాలి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర–ఉరవకొండ : మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఉరవకొండ ఎస్కే జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరవకొండలో మెగా జాబ్‌కు 60కి పైగా కంపెనీలు వారి ప్రతినిధులను పంపాయన్నారు. దాదాపు 5,000 మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ మేళాలో 7వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారిపై ప్రధానంగా దృష్టి సారించామని, బాగా చదువుకున్న వారు బయటకు పోయి ఇంటర్వ్యూలలో పాల్గొనగలుగుతారని, 7వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారిని ఆదుకోవాలనే ఈ మెగాజాబ్ మేళ ఏర్పాటు చేయించామని, ఇది మొదలు మాత్రమేనని, ఇలాంటి జాబ్ మేళాలు భవిష్యత్తులో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మేళా సెప్టెంబర్, అక్టోబర్లో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశామని, అయితే కంపెనీలను ఎక్కువగా తీసుకురావాలని, మరింత మంది నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మేళాని ఇప్పుడు ఏర్పాటు చేశామని తెలిపారు. పిల్లలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు పంపించి, ప్రభుత్వ ఖర్చులతో వారికి శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగాలు వచ్చేలాగా చేయడానికి తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఉద్యోగం రానివారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని మరిన్ని అవకాశాల కోసం నైపుణ్యతను పెంపొందించు కోవాలని తెలిపారు. వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, మరింత మెరుగ్గా, సులభతరంగా, నాణ్యతతో, పారదర్శకంగా జాబ్ మేళాను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలలో ఎంపికైన యువతీ యువకులకు నియామక పత్రాలను మంత్రి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్పి శ్రీనివాస్, ఉరవకొండ తహసిల్దార్ మహబూబ్ బాషా, ఆయా శాఖల అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘం పదవులు కాదు.. బాధ్యతలు

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర–రాప్తాడు/ఆత్మకూరు: నియోజకవర్గంలో 27చెరువులు, 5సాగునీటి వినియోగదారుల సంఘాలు మొత్తం 32సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం కావడంపై ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఎన్నికలు జరిగిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ తాజాగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టీసీ మెంబర్లు తమకు వచ్చినవి పదవులుగా భావించవద్దని.. అవి బాధ్యతలన్నది మర్చిపోవద్దన్నారు. ప్రతి చెరువుకు వర్షాధార నీటితో పాటు, సాగునీటి కాలువల ద్వారా ఎంతవరకు నీళ్లు వస్తాయన్న విషయాలు తెలుసుకోవడంతోపాటు ఇంకా ఏమైనా చేయాలా అన్నది ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయకట్టు రైతులు ఏఏ పంటలు వేసుకుంటున్నారు, వారి ఇబ్బందులు ఏంటన్నది కూడా తెలుసుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు సూచించిన విధంగా మనం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని చెరువులకు నీరు వచ్చిన తర్వాత అవి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత సభ్యులపై ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎన్నికలు ఏకగ్రీవం కావడం శుభ పరిణామమన్నారు. కలసి కట్టుగా పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.

కలుగులో దాక్కున్న ఎలుకలు కీస్ కీస్ అంటున్నాయి

విశాలాంధ్ర–రాప్తాడు: ఆరు నెలల పాటు కలుగులో దాక్కున్న ఎలుకలన్నీ ఇప్పుడు బయటకొచ్చి కీస్ కీస్ మంటున్నాయని వైసీపీ రైతు పోరుబాటపై ఎమ్మెల్యే ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ ఎంపిపి కుంటిమద్ది రంగయ్యతో కలసి మాట్లాడారు. అసలు వైసీపీ నాయకులకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని నిలదీశారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లా రైతులకు అసెంబ్లీ సాక్షిగా రైతులకు రూ.2,378 కోట్ల పరిహారం ఇస్తున్నామని ప్రకటించి ఆ తర్వాత దానిని ఎగ్గొట్టింది మీరు కాదా అని నిలదీశారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఈ జిల్లాలోని 12మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఎవరైనా ప్రశ్నించారా అని మండిపడ్డారు.

పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి...

–సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర–అనంతపురం రూరల్ : నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు వెంటనే మంజూరు చేయాలని సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండల సీపీఐ సమావేశం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో రూరల్ మండల సహాయ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి రామకృష్ణ హాజరై మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చినా అవి పట్టణాలకు సుదూరంగా నివాసయోగం కానీ ప్రాంతాలలో కేటాయించారన్నారు. వాటిలో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని, నాడు వైసిపి ప్రభుత్వానికి విన్నవించినా ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లడంతోపాటు కాకి లెక్కలతో 32 లక్షల మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ పేదల స్థలాలు పట్ల సుముఖత చూపలేదన్నారు. కాగా ఇంటి నిర్మాణానికి రూ.1,80,000 మాత్రమే ప్రకటించారని, ఈమొత్తంతో పునాదులు కూడా పూర్తి చేయలేని స్థితిలో ఉన్నారన్నారు. పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున స్థలాలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారి పెన్షన్లు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ ధనుంజయ, నాయకులు దుర్గాప్రసాద్, శాఖా కార్యదర్శులు నల్లప్ప, గోవిందు, పాండు, అజయ్, నరసింహులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం: రెండు రోజులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న మెగా జాబ్ మేళా లో పలువురు అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ పలు కంపెనీలు నియామక పత్రాలను అందించాయి. శనివారం స్థానిక జ్ఞాన భారతి పాఠశాల ప్రాంగణానికి వచ్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబు పలు కంపెనీల ప్రతినిధులతో చర్చించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించారు. రెండురోజులు గా జరుగుతున్న ఉద్యోగమేళాలో వందలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పేరు మోసిన కంపెనీలను తెచ్చి నియోజకవర్గ నిరుద్యోగులకు ఉపాధి చూపుతామని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, కంబదూరు లక్ష్మీనారాయణ , వైపి.రమేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర–బొమ్మనహాల్: మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతంగా సాగాయి. తహసిల్దార్ మునివేలు ఎన్నికలను నిర్వహించారు. మండలం లో 7 హెచ్ఎల్సి కాలువలు, మైనర్ ఇరిగేషన్ శ్రీధరఘట్ట చెరువు సంఘం ఎన్నికలు నిర్వహించారు. కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హరేసముద్రం కాలవ సంఘం అధ్యక్షుడు పయ్యావుల హనుమన్న, ఉపాధ్యక్షులు చంద్రగిరి హనుమంత రెడ్డి, బందూరు కాలువ అధ్యక్షులుగా ఈ నాగరాజు, ఉపాధ్యక్షులుగా వేలూరు గోవింద, ఉద్దేహాల్ కాలువ అధ్యక్షులుగా రావి రాజేష్, ఉపాధ్యక్షులుగా లాలెప్ప, కొళగనహళ్లి కాలువ అధ్యక్షులుగా బి.గోపాల్, ఉపాధ్యక్షులుగా కేవన్నూరుస్వామి, శ్రీధరఘట్ట కాలువ అధ్యక్షులుగా కొండాపురం కేశవరెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున, కలుదేవనహళ్లి కాలువ సుంకన్న, ఉపాధ్యక్షులు ముక్కన, బొల్లనగుడ్డం కాలువ అధ్యక్షులుగా చిన్న తిమ్మప్ప, ఉపాధ్యక్షులుగా జగదీష్, శ్రీధర ఘట్ట చెరువు సంఘం అధ్యక్షుడు కే. కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఉప్పర వెంకటేశులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అభయ, నిస్వార్థ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

విశాలాంధ్ర–ఉరవకొండ: పదవ తరగతి ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్, ఆర్టిటి సెట్ మొదలగు ఎంట్రన్స్ పరీక్షలకు హాజరయ్యే వారికి అభయ ఫౌండేషన్ మరియు నిస్వార్థ ఫౌండేషన్ ఉచితంగా స్టడీ మెటీరియల్ భోజన వసతి కల్పించి శిక్షణ ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈ రెండు స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. 2025 సంవత్సరంలో ఉచిత కోచింగ్ కు సంబంధించిన సూపర్ 60 పోస్టర్లను శనివారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఇలాంటి ఉచిత కోచింగ్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పేద విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాప కులు తాటికొండ వెంకట మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తాము ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు 100 శాతం తమ లక్ష్యాలను చేరుకున్నారని తెలిపారు. అభయ సంస్థ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఈ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. 2025 లో పదవ తరగతి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఈనెల డిసెంబర్ 14 నుంచి 2025 జనవరి 15 వరకు ఆన్లైన్ లింకు ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలన్నారు. జనవరి 26వ తేదీన మొదటి దశ ఆన్లైన్ పరీక్షలు నిర్వహిస్తామని ఎంపికైన విద్యార్థులకు ఫిబ్రవరి 26వ తేదీన అభయ సీసీఎల్ రోటరీపురం తాడిపత్రి రోడ్డు నందు జిల్లాస్థాయి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర–రాప్తాడు: మండలంలోని రెండు భారీ, నాలుగు చిన్న నీటి పారుదల చెరువుల సాగునీటి వినియోగ దారుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుల, సభ్యుల ఎన్నికల లో భాగంగా పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎంపికయ్యారని తహశీల్దార్ పి.విజయకుమారి శనివారం మధ్యాహ్నం తెలిపారు. రాప్తాడు చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం అధ్యక్షురాలిగా సాకే తిరుపాలమ్మ, ఉపాధ్యక్షునిగా అద్ర ఎర్రగుంటప్ప, సభ్యులుగా కుమ్మర వెంకటేష్, పసుపుల కృష్ణమూర్తి, కుమ్మర రాధమ్మ, సాకే రాము, బుక్కచెర్ల సాగునీటి సంఘం అధ్యక్షునిగా కె.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షునిగా కె.పుల్లన్న, ముగ్గురు కమిటీ సభ్యులు, చాపట్ల సాగునీటి సంఘం అధ్యక్షునిగా కల్లూరు విజయకుమార్, ఉపాధ్యక్షునిగా మేడాపురం రాముడు, సభ్యులుగా నలుగురు, ఎం.చెర్లోపల్లి సాగునీటి సంఘం అధ్యక్షునిగా బి.ఉమాపతి, ఉపాధ్యక్షునిగా బి.రాజలక్ష్మి, సభ్యులుగా నలుగురు, పాలచెర్ల సాగునీటి సంఘం అధ్యక్షునిగా పి.లక్ష్మన్న, ఉపాధ్యక్షునిగా ఎస్.అక్కులప్ప, 10మంది కమిటీ సభ్యులుగా, గాండ్లపర్తి సాగునీటి సంఘం అధ్యక్షునిగా బత్తల జయచంద్ర, ఉపాధ్యక్షునిగా ఎర్రగుంట ఉప్పర పోతలయ్య, సభ్యులుగా 9మందిని గ్రీవంగా ఎంపికయ్యారు అన్నారు సందర్భంగా వారికి డిక్లరేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు ఆయా పోలింగ్ స్టేషన్లలో అందజేశారు. వీరిని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, సర్పంచులు సాకే తిరుపల్, బండి ఉజ్జినప్ప, నరేష్, పసుపుల బాబయ్య, అభినందించారు.

సాగునీటి ఎన్నికల ఏకగ్రీవం.. చారిత్రకం

విశాలాంధ్ర, కనేకల్.. రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో. శనివారం నిర్వహించిన కనేకల్ సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సాగునీటి సంఘం అధ్యక్షులుగా బిటి రమేష్, ఉపాధ్యక్షులుగా బాగన్న గారి తిప్పేస్వామి, సభ్యులుగా బూదుగమ్మ గోపాల్, శివానంద, అంజి శెట్టి , బారికి ముక్కన, ఈశ్వరరెడ్డి, వీరితోపాటు మొత్తం 12 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ సాగు నీటి సంఘం ఎన్నికలు కూటమి బలపరిచిన రైతులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఒక చారిత్రక విజయం అన్నారు. రైతాంగ సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి తీసుకుంటున్న అనేక విప్లవాత్మక చర్యలు రైతుల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పట్ల సానుకూల వాతావరణాన్ని ఏర్పడింది అన్నారు ఓటమి భయంతోనే వైసీపీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామంటూ ప్రకటించిందన్నారు. ఏకపక్షంగా ఎన్డీఏ కూటమికి పట్టము కట్టడం ఆయకట్టుకు రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందు లాలెప్ప మరియప్ప చంద్ర కవిటి మాబు ఎస్ కే మల్లికార్జున టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర–గార్లదిన్నె: మండలంలో గార్లదిన్నె గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటి వినియోగదా రుల సంఘం ఎన్నికలు నిర్వహించ బడింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ కొర్రపాటి శేఖర్, ఉపాధ్యక్షులుగా ఎన్ వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి కె.తారాచంద్రనాయక్, ఏఈఓగా శ్రీనివాసులు, విఆర్ఓ రవి శంకర్, హెచ్ఎల్సి ఏఈ శంకర్ స్థానిక పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ జయప్రదం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

పోటీకి రాని వైసిపి.. ఏకగ్రీవమైన టిడిపి

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం: సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎన్నికలకు విపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూరం అవుతున్నట్లు ప్రకటించింది దీంతో అధికార టిడిపి వారే అన్నిచోట్ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి . నియోజకవర్గంలో పెద్ద చెరువు ఐన కంబదూరు చెరువుకు అధ్యక్షుడుగా కరణం బాపూజీ, ఉపాధ్యక్షుడుగా బాలచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా నాగమ్మ, శ్రీనాథ్, నారాయణమ్మలు ఎంపికయ్యారు. పాళ్లూరు చెరువుకు రాఘవేంద్ర అధ్యక్షులుగా వెంకటేష్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గూల్యం చెరువుకు అధ్యక్షులుగా బొమ్మయ్య, ఉపాధ్యక్షురాలుగా సావిత్రమ్మ ఎన్నికయ్యారు. నూతిమడుగు చెరువు సంఘం అధ్యక్షులుగా గాజులతిమ్మప్ప ఉపాధ్యక్షులుగా జిసి నర్సింహులు ఎన్నికయ్యారు. సభ్యులుగా అనిల్ మారుతి గోపాల్ నాగభూషణ్ ఎన్నికయ్యారు. రాళ్ల అనంతపురం చెరువు సంఘం అధ్యక్షుడిగా తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షురాలుగా వెంకట లక్ష్మి ఎన్నికయ్యారు కంబదూరు మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అధికారులు టిడిపి నాయకులు ముందుండి నడిపించారు మాజీ జడ్పిటిసి సభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ , సర్పంచ్ శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి టిడిపి మండల కన్వీనర్ శివన్న తదితరులు ఎన్నికల ప్రశాంతంగా జరిపించారు.

రాయలచెరువు సాగునీటి సంఘం ఏకగ్రీవం

విశాలాంధ్ర–యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు సాగునీటి సంఘం ఎన్నికల నిర్వహణ ప్రక్రియ శనివారం జరిగింది అధ్యక్షురాలుగా మదమంచి నాగ శేషమ్మ, ఉపాధ్యక్షుడుగా తోళ్ల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర్రాజు, సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు, శ్యామ్ సుందర్ నాయుడు, నరేంద్రబాబు, రంగస్వామి పాల్గొన్నారు

ఆయకట్టు భూములకు నీరిందిస్తాం..

విశాలాంధ్ర–యాడికి: మండలం పిన్నేపల్లిలో శనివారం ఆయకట్టు రైతులు ఆరుగురు డైరెక్టర్ల విశ్వేశ్వరరావు, నాగేష్, పెద్ద కిష్టయ్య, మహేశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, రాముడు తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షునిగా విశ్వేశ్వరరావును ఉపాధ్యక్షునిగా పుల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఆయకట్టు కింద ఉన్న భూములకు ప్రతి సంవత్సరం నీళ్లు వచ్చేటట్టు పాటు పడతామన్నారు. చెరువు మరమ్మత్తులు, పూడికతీత చేస్తామని హామీ ఇచ్చారు.

మదిగుబ్బ సాగునీటి సంఘం ఎన్నికలు..

విశాలాంధ్ర–ఆత్మకూరు: మదిగుబ్బ గ్రామ చెరువు ఆయకట్టు సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా జింకల రంగప్ప, ఉపాధ్యక్షులుగా చిట్రా నాగభూషణం ఎంపికయ్యారు. డైరెక్టర్లుగా విరూపాక్ష రెడ్డి నేమకల్లు, పెద్దన్న, ఓబులేసులనూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపికైన కమిటీకి తహసిల్దార్ లక్ష్మీ నాయక్ నియామక పత్రం అందజేశారు.

ఉత్సాహంగా 10వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర–రాప్తాడు : మండలం లోని మంటిస్సోరి ఎలీట్ పాఠశాలలో శనివారం 10వ సీని యర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పురుషుల క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడాపోటీ లకు 13 జిల్లాలనుంచి హ్యాండ్ బాల్ పురుషుల జట్లు హాజరై హెరాహెూరీగా తలపడ్డాయి. ముఖ్య అతిథిగా మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల ఎండీ కృష్ణ భరత్ హాజరై క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ కార్యదర్శి శివశంకర్, పీడీల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.కేశవ మూర్తి, కె.శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, బి.రాజశేఖర్‌రెడ్డి, వి.మురళీ, స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుగుణమ్మ, సీనియర్ పి.డి. ఎల్.నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు. కృష్ణభరత్ మాట్లాడుతూ క్రీడలు మనిషి మానసిక, శారీరక ఉన్నతికి తోడ్పాటు అందిస్తాయన్నారు. కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ కృష్ణ భరత్ దాదాపు 250 మందికి భోజన వసతి కల్పించి, క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరగడానికి కారకులయ్యారన్నారు. పీడీల అధ్యక్షులు ఎన్.కేశవమూర్తి మాట్లాడుతూ క్రీడాకారులు చదువులోనూ రాణించి ప్రభుత్వం మనకు అందిస్తున్న క్రీడా కోటాను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడి గౌరవంతో బతకాలన్నారు. హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఎండీని కృష్ణ భరత్ మొమెంటో, శాలువాతో సత్కరించారు.క్రీడా పోటీల ఫలితాలు..మొదటి రౌండ్ లీగ్ పోటీలలో శ్రీకాకుళం జట్టు పై, గుంటూరు 10–09 తోనూ, చిత్తూరు విజయనగరంపై 4–1, అనంతపురం కడపజట్టు పై 5–2 తోనూ, వెస్ట్ గోదావరి నెల్లూరు జట్టుపై 3–2 తోనూ విజయం సాధించాయి.

కూడేరు సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర–కూడేరు: మండలంలోని అరవకూరు, కమ్మూరు, ఇప్పేరు గ్రామాల ఆయకట్టు ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా అరవకూరు ముస్టురు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు కమ్మూరు బోయ నరసింహులు, సభ్యులు కరుగుంట నాగశేకర్, అరవకూరు, కురుబ యల్లప్ప, ఈడిగ ఈరన్న.కమ్మూరు, సీతారాం, ఇప్పేర్ ఆయకట్టు ఛైర్మెన్‌గా పీ.పాండు, రంగాలు ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు.

సజావుగా సాగునీటి సంఘం ఎన్నిక

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మండలం బూదగవి గ్రామ మైనర్ ఇరిగేషన్ ట్యాంకు సంబంధించి సాగునీటి సంఘం ఎన్నిక శనివారం సజావుగా ఏకగ్రీవంగా జరిగింది. మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఎన్నికల అధికారిక వ్యవహరించారు. సాగునీటి సంఘం అధ్యక్షులుగా కేపీ తిమ్మప్ప, ఉపాధ్యక్షులుగా కేపీ తిమ్మక్క, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చిరంజీవి, రామస్వామి రైతులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘం అధ్యక్షులుగా గవ్వల పరం పరంధామ...

విశాలాంధ్ర–నార్పల: మండల సాగునీటి సంఘం అధ్యక్షులుగా గవ్వల పరం పరంధామ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నార్పల బాలుర ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ అరుణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా నడిమిదొడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఎన్నుకున్నారు. దీంతో నార్పల మండలంలో సాగునీటి సంఘం ఏకగ్రీవంగా ఎంపికయింది. వైసీపీపీ నేతలు ఈ ఎన్నికలు బహిష్కరించగా కూటమిలో టీడీపీ జనసేన, బిజెపిలు చెరొక టి సి స్థానం దక్కించుకున్నాయి. మండలంలోని 12 టీసీలకు సంబంధించి 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నార్పల మండలంలో 1.టి సి పి. కుళ్లాయప్ప, 2. జంపు గుంపుల విజయభాస్కర్. 3. వడ్డీ సుధాకర్ రెడ్డి. 4వ టీసీ కాలం ఆదినారాయణ. 5 తీగల శ్యాంసుందర్ రెడ్డి. 6 గవ్వల పరంధామ. 7 కళ్ళు యోగానంద. 8 గుండ్లమడుగు సుధాకర్. 9 పుట్లూరు నాగిరెడ్డి. 10 గోపాల్ రెడ్డి. 11 వెన్నపూస చంద్రమోహన్ రెడ్డి. 12 పోడి చెరువు రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సాగునీటి సంఘం అధ్యక్షునిగా గవ్వల పరంధామను 12 మంది టీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసమూర్తి, ఆర్ఐ జ్యోతిరాణి, విఆర్ఓలు శివరామ్, రామంజినేయులు పాల్గొన్నారు.

ఘనంగా పెనుకొండ దర్గా గంధం ఉత్సవం, సర్వమత సమ్మేళనం

విశాలాంధ్ర-పెనుకొండ: సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ 752 గంధం మహోత్సవం, సర్వమత సమ్మేళన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సలహా సలహాదారు షరీఫ్, గజాల శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. దర్గా పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన సభా కార్యక్రమాలు నిర్వహించారు. తాజ్ బాబా మాట్లాడుతూ భారతదేశమే కాదు ప్రపంచమంతా శాంతిని ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో దాదాపుగా 35 ఏళ్ల నుండి బాబయ్యస్వామి ఉరుసు సందర్భంగా జాతీయ సమైక్యతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. నా ఆఖరి శ్వాస వరకు దేశమంతా తిరిగి కులాలకు మతాలకు జాతి వర్గ బేదభావాలకు అతీతంగా మనుషులంతా ఐక్యంగా ఉండాలని సమైక్యతా భావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇదే సందర్భంగా భారతీయ నేషనల్ ఇంటిగ్రేషన్ ఫౌండేషన్‌ని స్థాపించామని, ఈ ఫౌండేషన్‌ని రవిశంకర్ గురూజీ , జస్జోత్ సింగ్, జాన్ ప్రియనాథ్, శ్రీనివాసులు,జాబిలి చాంద్ బాషా, ఉమర్ ఫారూక్ ఖాన్‌లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మైనారిటీ వ్యవహారాల సలహాదారు, ప్రభుత్వ జనాబ్ షరీఫ్ మహ్మద్ అహ్మద్, మాట్లాడుతూ దేశంలోనే ఏ దర్గా చేయని గొప్ప కార్యక్రమాన్ని జాతీయ సమైక్యతా కార్యక్రమాన్ని 35 సంవత్సరాల నుంచీ నిర్వహించడమంటే చాలా గర్వంగా ఉందని తెలిపారు. మూడు ప్రపంచ గిన్నిస్ రికార్డులు పొందిన గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరిలో సమైక్య తను నెలకొల్పాలనే ఉద్దేశంతో తాజ్‌బాబా ఇలా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రపంచ శాంతికి, పాటుపడుతూ నా వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. దర్గా తరఫున కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ జాతి వర్గ భేదాలు లేకుండా కలిసి పనిచేయాలని కోరారు,

జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ భాషా, నగర పంచాయతీ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్,నిర్వహణలో దాదాపు 30 మందికి పెనుకొండ దర్గా నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డుల ప్రదానం జరిగింది. రవిశంకర్ గురూజీ, జాన్ ప్రియనాథ్, బ్రహ్మ కుమారి, రవిశంకర్ గురూజీ, ప్రెసిడెంట్, నైబర్‌హుడ్ కమ్యూనిటీ నెట్‌వర్క్ ఇండియా,మిట్ట ఆంజనేయస్వామి దేవస్థానం. పెనుకొండ అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, సయ్యద్ నసీర్‌అహమద్, చరిత్ర కారుడు, ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామీషా, పోల ప్రభాకర్ -స్థాపకుడు, యువర్స్ ఫౌండేషన్, ధర్మవరం, డైరెక్టర్, సోమ రాజు శివరాజు, వ్యవస్థాపకుడు, సోమల రాజు ఫౌండేషన్, అరుణ జ్యోతి, శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం" జిల్లా, సి. ఆంజినేయులు సి.ఐ. గ్రామీణ హిందూపూర్,జనార్ధన్, హిందూపూర్ రూరల్ సర్కిల్ నరేంద్రరెడ్డి, బిల్డర్-వాస్తు కన్సల్టెంట్, ధర్మవరం, జి..అబ్దుల్ కరీం, జయసింహ, సత్యసాయి జిల్లా తదితరులకు అవార్డులు అందజేశారు, తనంతరం 3 గంటలకు గంధం అంగరంగ వైభవంగా తాజబాబా నేతృత్వంలో జరిగింది. లక్షల మంది పాల్గొన్న గంధపు ఉత్సవంలో డిఎస్పి వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో ఎలాంటి అవాంతరాలు జరగకుండా బందో బస్తు ఏర్పాటు చేసారు.

లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పే తుది తీర్పు అవుతుంది..

జడ్జీలు గీతావాణి, రమ్యసాయి

విశాలాంధ్ర-ధర్మవరం: లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పే తుది తీర్పు అవుతుందని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీకు తగ్గ కేసులు మాత్రమే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ 371 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఇందులో బ్యాంకు రుణాలు కేసులు 34 (14 లక్షల 15,700 రూ.), భార్యాభర్తల కేసు 01, భూమి తగాదా కేసులు 05, ప్రామిసరీ నోటు కేసులు 01(రూ.3 లక్షల రూపాయలు), ఇసుక రవాణా కేసులు 30 (రూ.26000), భరణం కేసులు రెండు (16 లక్షల 50 వేలు), చెక్ బౌన్స్ కేసులు మూడు (రూ.6 లక్షల 50 వేలు) గొడవ కేసులు 164, సారాయి కేసులు 30 (1 లక్ష 2000), పెట్టి కేసులు 101 (నాలుగు లక్షల 48 వేల 750 రూపాయలు) మొత్తం విరసి 371 కేసులు పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజీ కేసులకు లోక్ అదాలత్‌లో చక్కటి పరిష్కారం..

పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి కె.రాకేష్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి లో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐ పి సి (సిసి లు)45 మద్యం సిసి కేసులు 17 సివిల్ తగాదాలు 2 యి.పి 1 యెస్‌టిసి కేసులు 49 బాంక్ పిఎల్‌సి కేసులు 15 మొత్తం 129 కేసులు పరిష్కరించబడ్డాయి. సీజ్డ్ మనీ 37320 సివిల్ క్రిమినల్ బాంక్ ప్రి లిటీగషన్ కింద 1654160 (పదహారు లక్షల ఏభై నాలుగు వేల రూపాయలు) విలువ గల వివిధ తగాదాలు కేసులు రాజీ మార్గంలో పరిష్కారం కాబడ్డాయి. జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకుచక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు. కేవలం చిన్నపాటి తగాదాలు మనస్పర్థల మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరగడంతో కోర్టులకు పనిభారం అధికమవుతోందన్నారు. లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి లోక్ అదాలత్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి నాగేంద్ర. నిడిమామిడి శ్రీనివాసులు లెక్కల యదుభూషన్, ఇందిర పూజారి ప్రసాద్ పాల్గొన్నారు.

సీనియర్ లెక్చరర్ వీరస్వామికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-కదిరి : కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ లెక్చరర్ డా.వి వీరాస్వామికి అరుదైన గౌరవం దక్కిందని తెలిపారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న దేశ విదేశాల్లోని ప్రముఖ వ్యక్తులను గుర్తించి లీడర్ షిప్ ఎక్సలెన్స్ అవార్డు 2024తో సత్కరించారన్నారు.ప్రత్యేకంగా అవార్డు విజేతల జీవిత వివరాలతో కూడిన ఓ పుస్తకాన్ని ప్రచురించగా సదరు పుస్తకంలో డా.వీరాస్వామికి చోటు లభించడం తమకెంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అభినందించారు.

సజావుగా సాగునీటి ఎన్నికలు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలో శనివారం నిర్వహించిన సాగు నీటి ఎన్నికలు ఘర్షణలకు చోటు లేకుండా ఏకగ్రీవం అయ్యాయని అధికారులు పేర్కొన్నారు. వైసీపీ పార్టీ ఎన్నికలను బహిష్కరించడం విధేయతమే. పార్టీలకతీతంగా రైతులు పాల్గొని ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించారు. సోమందేపల్లి అధ్యక్షులు వి నారాయణ ఉపాధ్యక్షులు సాయినాథ్, చల్లా పల్లి నంజీవరెడ్డి, లోకేష్ చాలకూరు లక్ష్మీనరసప్ప, భాగ్యమ్మ. పంది పర్తి అస్వర్థప్ప, రామకృష్ణారెడ్డి. మంచే పల్లి ఆదినారాయణప్ప, లక్ష్మీనారాయణప్పా, నడింపల్లి సాదిరి మహేష్, శివయ్య ఈదుల బలాపురం కిష్టప్ప, నరసింహులు, మండ్లి ఆనందప్ప, ఆంజనేయులు, తుంగోడు జై చంద్రారెడ్డి, కిష్టప్ప ముద్దపుకుంటా ఎమ్మార్ నాగరాజు, పి అంజనేయులు, రూకలపల్లి ఆంజనేయులు, చిన్నప్ప బ్రహ్మసముద్రం శ్రీరాములు, తిమ్మయ్య, మాగే చెరువు ఎం తిమ్మయ్య, కే తిమ్మయ్య. సుద్దుకుంటపల్లి కెవిఎం తిమ్మయ్య, నాగరాజు, వెలదడకల దయానంద రెడ్డి, రవీందర్ రెడ్డి, జూలుకుంట వెంకటేశులు, హనుమంత రాయుడు, మేకలపల్లి, వెంకటేశులు, హెూటల్ వెంకటేశులు, మంత్రి కవితమ్మ మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం వచ్చి సోమందేపల్లి సాగునటి అధ్యక్షులు వినారాయణ ఉపాధ్యక్షులు సంఘ సభ్యులను సన్మానించారు అనంతరం మండల కన్వీనర్ సిద్ధి లింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, నీరుగంటి చంద్ర, మాజీ ఎంపీటీసీ కిష్ట తదితర నాయకులు మంత్రి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మండలంలో సాగునీటి ఎన్నికలలో విజయం సాధించిన వారు రైతుల పక్షాన నిలిచి రైతులకు అండగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ,, శ్రీనివాస్ రెడ్డి, వడ్డి శీన, మాజీ ఎంపీపీ వెంకటేష్ పాల్గొన్నారు.

అక్రమ భూదందాలతో ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోం : ఎమ్మెల్యే కందికుంట

విశాలాంధ్ర-కదిరి: అక్రమ భూదందాలతో ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హెచ్చరించారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అధికారం వచ్చినప్పుడు వ్యక్తిగతంగా కోపం పెట్టుకుంటే ఏమవుతుందో జగన్మోహన్ రెడ్డి కేసు ఒక స్టడీ అవుతుందన్నారు. అటువంటి పనులకు కూటమి ప్రభుత్వం ఎప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలు వ్యవహార పరిస్థితులన్నీ అడ్డుకోకపోతే సామాజిక భద్రత లేనట్టు ప్రజలకు సుపరిపాలన అందించలేనటువంటి పరిస్థితులలోకి నెట్టివేయబడతామనే ఆలోచనతో అక్రమ భూ దందాలపై కఠిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరారు. మేము చేసే ప్రతి పనిలో పారదర్శకత కచ్చితంగా ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్, మున్సిపల్ కార్యాలయాలలో అవినీతి పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేట్ వ్యక్తులు అవినీతికి రాజ్యం పోస్తున్నారని వీటన్నిటిపై చర్యలు తప్పవన్నారు. 20 సంవత్సరాల రాజకీయ అనుభవంతో అందరిని కలుపుకుంటూ పోతున్నానని ఊరు బాగుంటే మనమందరం బాగుంటామన్నారు. రాజకీయాలంటే అడ్డగోలుగా ప్రభుత్వ భూములను కొట్టేయడం కాదని ప్రజలకు నచ్చే విధంగా, మెచ్చే విధంగా పాలనా ఉండాలన్నారు. గత ప్రభుత్వం లో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు ప్రజలకు సేవలు చేయాలని సూచించారు.

ఎస్సీ ఎస్టీ గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కదిరి: జిల్లాలోని ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై సదస్సులు నిర్వహించాలి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ బి.కదిరప్ప తెలిపారు. ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ కాలనీలో త్రాగునీటి సమస్య, సిసి రోడ్లు, వీధిలైట్లు, మరుగుదొడ్లు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పైన అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. తాగుడుకు బానిసై ఎన్నో కుటుంబాలకు బలవుతున్నాయని, దహన సమస్కారాలు కోసం స్థలాలు లేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. వెనుకబడిన గ్రామాలలో పర్యటించి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను చైతన్యం చేయాలన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న హసీనాకు శనివారం టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శెట్టిపల్లి గ్రామంలో హసీనా మహ్మద్రఫీ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే బాధితురాలికి రూ 10 వేలు ఆర్థికసాయం చేశారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

హిందూపురం జర్నలిస్టులు డిమాండ్

విశాలాంధ్ర-హిందూపురం : పులివెందుల నియోజకవర్గం వేముల మండల తహసీల్దార్ కార్యలయంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్‌కు వెళ్లిన సాక్షి టివి శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డిలపై శుక్రవారం కొంత మంది మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని ఖండిస్తూ, దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం హిందూపురం జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగులగొట్టడం తీవ్రంగా పరిగణించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టుపై దాడులపై నియంత్రణ కమిటీలను ప్రభుత్వం వెంటనే నియమించాలని. రాష్ట్రంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందూపురం జర్నలిస్టులు పాల్గొన్నారు.

బైక్ రైజర్లపై కొరడా ఝులిపించిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని జాతీయ రహదారి మీద బైక్ రైజర్లు విన్యాసాలు చేస్తూ ప్రయాణికులకు భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తులను రాత్రి బాబయ్య స్వామి గంధం జరుగుతున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు స్థానికులతో కలిసి బైక్ రైజర్లు అలజడి సృష్టించిన నైపద్యంలో పోలీసులు వారి మీద నిఘా ఉంచి ఎస్సై వెంకటేశ్వర్లు, సిఐ రాఘవన్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పర్యవేక్షణలో 47 బైకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. రైజర్లు చేస్తున్న విన్యాసాలకు బైక్ అదుపుతప్పి కారును ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే యువకుడిని బెంగళూరులోని ఆసుపత్రికి తరలించారు.

ఆరవ డైరెక్టర్‌గా ఆకుల లింగమయ్య ఏకగ్రీవం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం చెరువుకు సంబంధించి జనసేన పార్టీ తరపున చిన్నూరు గ్రామానికి చెందిన ఆకుల లింగమయ్య సాగునీటి వినియోగ దారుల సంఘం ఎన్నికలలో 6 వ డైరెక్టర్‌గా ఏకగ్రీవం అయ్యారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వలన ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారు జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి చిలకమ్ మధుసూదన రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకుగాను చిలకం మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన ఆకుల లింగమయ్యను , సహకరించిన అడ్డ గిరి శ్యామ్ కుమార్‌ను సత్కరించారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-అగళి : మండలంలో 7 సాగునీటి సంఘాలకు ఎన్నికలు శనివారం అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. ముందుగా సాగునీటి సంఘం డైరెక్టర్ల స్థానాలకు నామినేషన్లు స్వీకరించారు. పోటీలో ఎవరు ముందుకు రాకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అగళి చెరువుకు సాగునీటి సంఘం అధ్యక్షులుగా మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా ప్రమీల, కోడిపల్లి చెరువు సంఘము ఆయకట్టు ప్రెసిడెంట్‌గా శారదమ్మ, వైస్ ప్రెసిడెంట్‌గా గుండప్పని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇరిగేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులుగా మంజునాథ, ఉపాధ్యక్షులుగా తిమ్మరాయప్ప,మధూడి చెరువు సంఘం అధ్యక్షులుగా ఎం. శ్రీధర్ ఉపాధ్యక్షులుగా బిఎం రమేష్ ఇనగలూరు చెరువు సంఘం అధ్యక్షులుగా నరసింహప్ప, ఉపాధ్యక్షులుగా రామచంద్రప్ప,రావూడి చెరువు అధ్యక్షులుగా కేంచరాయప్ప, ఉపాధ్యక్షులుగా ఈరన్న,హళ్లికేరా చెరువు సంఘం అధ్యక్షులు గా రంగమ్మ ఉపాధ్యక్షులుగా సంపత్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ప్రతి చెరువుకు ఆరేసి చొప్పున డైరెక్టర్‌లను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలను తాహసిల్దార్ సుబ్బారావు ఎస్ ఐ వీరేష్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదవేంద్ర వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ జడ్పీటీసీ ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి మండల ప్రధాన కార్యదర్శి జయప్ప జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ సర్పంచ్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ పూర్తి

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలోని శనివారం మండలంలోని 9 చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా అధికారులు నిర్వహించారు . మునిమ డుగు చెరువుకు పి.మల్లికార్జున అధ్యక్షుడిగా ఎంపిక చేశారు, గుట్టూరు సాగునీటి సంఘానికి వెంకటేశులు అధ్యక్షుడు, ఎర్రమంచి సాగునీటి సంఘానికి పెద్దన్నను ఎంపిక చేశారు.అడదాకులపల్లి చెరువుకు మారుతిని అధ్యక్షుడిగా, ముత్యాల చెరువుకు చలపతిని అధ్యక్షునిగా, నాగలూరు చెరువు సంఘానికి శంకరప్పను అధ్యక్షునిగా, 7 మావుటూరు చెరువు సంఘానికి నీరగంటి నాగరాజును అధ్యక్షునిగా, శెట్టిపల్లి తాగునీటి సంఘానికి భాస్కర్ నాయక్, అధ్యక్షునిగా, చిన్నపరెడ్డిపల్లి సాగునీటి సంఘానికి ఆకులేటి శ్రీనివాసులను అధ్యక్షునిగా ఎంపికయ్యారు. ఒక్కొక్క సాగునీటి సంఘానికి ఉపాధ్యక్షులు, 6 మంది సభ్యులు కమిటీ ఏర్పడి సభ్యులలో అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎంపిక చేసుకున్నారు,

సాగునీటి సంఘం చైర్మన్‌గా బొడ్డు జయన్న

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ఓడిసి చెరువు సాగునీటి సంఘం చైర్మన్ గా టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు జయన్న ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. మండలం లోని ఓడిసి, చౌడేపల్లి సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలకు సజావుగా జరిగాయి. ఓడిసి సాగునీటి సంఘం చైర్మెన్‌గా బొడ్డు జయన్న, ఉపాధ్యక్షులు షమీవుల్లా, టిసి సభ్యులు ఆశోక్, వెంగళశెట్టి మునెప్ప, బాబా, వెంకటస్వామి, అలాగే చౌడేపల్లి సాగునీటి సంఘం చైర్మెన్ వెంకటరమణప్ప, ఉపాధ్యక్షులుగా లక్ష్మీపతి , టిసి సభ్యులు ఎన్. హనమంతురెడ్డి, ఆంజనేయులు, ఈశ్వరయ్య, సి.హనుమంతురెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

ముగిసిన సాగునీటి సంఘం ఎన్నికలు..

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని గూనిపల్లి, అగ్రహారం చెరువులకు గాను ఏకగ్రీవంగా డైరెక్టర్లు ఎన్నుకున్నారు. అగ్రహారం చెరువు సంఘం అధ్యక్షరాలుగా చెన్నమ్మ, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీదేవి, గూనిపల్లి అధ్యక్షుడిగా నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గంగాద్రి ఎన్నికయ్యారు. బుక్కపట్నం చెరువు సంఘం ఉపాధ్యక్షుడిగా గ్రామానికి చెందిన దేవిశెట్టి సంజీవ రాయుడుఎన్నికయ్యారు

సాగునీటి సంఘాల అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం,...

విశాలాంధ్ర-చిలమత్తూరు: మొరసనపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులుగా అచ్చప్పగారి సూర్యనారాయణ, చాగలేరు సి ఎన్ ఆనంద్, సోమగట్ట గోవిందప్ప, శెట్టిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కొడికొండ, వెంకట్రామప్ప, రామప్ప, కోడూరు గద్దం కిష్టప్ప, ఎక్కాల చెరువు శివన్న, చిలమత్తూరు అశ్వత్తప్ప ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు, అదేవిధంగా ఉపాధ్యక్షులను, మెంబర్లను ఎన్నుకొన్నారు, చిలమత్తూరు టిడిపి, జనసేన పార్టీ నాయకులు ఎన్నికైన అధ్యక్షులకు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

తనకల్లు మండలంలో..

విశాలాంధ్ర-తనకల్లు : మండలంలోని సాగునీటి సంఘాల గల సిజి ప్రాజెక్టు, కొక్కంటి చెరువు, మల్లిరెడ్డిపల్లి చెరుకు, చిన్న రామన్నగారిపల్లి చెరువు, తిమ్మనాయన చెరువులకు ఎన్నికలు శనివారం అధికారులు నిర్వహించారు. ఐదు సాగునీటి సంఘాల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బయప్ప తహసిల్దార్ శోభాసువర్ణమ్మ, ఏవో శ్రీహరి నాయక్, ఆర్ఐ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చౌడేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా వెంకటరమణ

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: మండలంలోని చౌడేపల్లి సాగునీటి సంఘం చైర్మన్ గా వెంకటరమణప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి సంఘానికి శనివారం జరిగిన ఎన్నికల్లో చౌడేపల్లి సాగు నీటి సంఘం ఉపాధ్యక్షులుగా లక్ష్మీపతి రెడ్డి, సభ్యులుగా ఎన్.హనుమంత రెడ్డి, ఆంజనేయులు, ఈశ్వరయ్య, సి. హనుమంత రెడ్డి ఎంపికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాబర్ట్ విల్సన్,అనంతాచారి వ్యవహరించారు.

సాగునీటి ఎన్నికలు పూర్తి

విశాలాంధ్ర-గుడిబండ : మండల వ్యాప్తంగా 9 సాగునీటి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. గుడిబండ చెరువు ఆయకట్టుకు అధ్యక్షుడిగా నిరంజన్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీదేవమ్మ,ముత్తుకూరు అధ్యక్షురాలుగా అమ్మాజమ్మ, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, గొల్లపల్లి కరియమ్మ, రాజు మందలపల్లి కరిబడప్ప,వీరక్యాతప్ప రాళ్ళపల్లి నవీన్, కరియప్ప, మోరుబాగలు హనుమంతరాయప్ప, నరసింహమూర్తి,కొంకల్లు రామాంజనేయులు, దొడ్డీరమ్మ నాచేపల్లి తిప్పేస్వామి,గంగణ్ణ తాళ్ళకెర జంపణ్ణ, మంజునాథ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .

సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల వ్యాప్తంగా 5 సాగునీటి సంఘాలకు ఎన్నికలు శనివారం అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. అధ్యక్షులు,ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తహసీల్దార్ షేక్షావలి తెలిపారు. రొళ్ల చెరువుకు సాగునీటి సంఘం అధ్యక్షులుగా మిట్రీ నంజేగౌడు, ఉపాధ్యక్షులుగా వి.యం చంద్రమౌళి , ఆరు గురు డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు హుణసేకుంట చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా శంకర్,ఉపాధ్యక్షులుగా తిమ్మరాయప్ప యం.రాయాపురం చెరువు సంఘం అధ్యక్షులుగా ఎం.ఈరన్న,ఉపాధ్యక్షులుగా శివకుమార్ కాకి చెరువు సంఘం అధ్యక్షులుగా బ్యాటప్ప, ఉపాధ్యక్షులుగా దరేంద్రప్ప,కె.బ్యాడగేరి చెరువు సంఘం అధ్యక్షులుగా సిద్ధగంగమ్మ ఉపాధ్యక్షులు రవిశంకర్ వారిని ఏకగ్రీవ ఎన్నుకు న్నారని తెలిపారు ఎన్నికైన వారికి డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు దాసిరెడ్డి, కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప పాల్గొన్నారు.

వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం : వినియోగదారుల తమ హక్కులపై అవగాహన కల్పించుకోవాలని వినియోగ దారుల సంఘం అధ్యక్షులు కుల్లాయప్ప తెలిపారు. శనివారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సదస్సులో వారు మాట్లాడుతూ ఏవైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు పొందాలని, తూకాలను కూడా తప్పక పరిశీలించాలన్నారు. వినియోగదారులు మోసపోయినప్పుడు ఫోరంను ఆశ్రయిస్తే తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోవింద నాయుడు తోపాటు రవీంద్ర, సుభహాన్ నారాయణస్వామి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-ధర్మవరం: సాగునీటి సంఘం ఎన్నికలు రూరల్ పట్టణంలో సజావుగా, ప్రశాంతంగా జరిగాయని అధికారులు తెలిపారు. ధర్మవరం చెరువుతోపాటు మండలంలోని గొట్లూరు, చింతలపల్లి, పోతుకుంట, రావులచెరువు, రేగాటిపల్లి, సీసీ కొత్తకోట, కునుతురు గ్రామ చెరువులకు నిర్వహించిన ఎన్నికలలో 7 టిడిపి మద్దతుదారులు, ఒక జనసేన (రేగటిపల్లి) మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తొలుత ఎన్నికల నియమం ప్రకారం నామినేషన్లు స్వీకరించారు తదుపరి టిడిపి మద్దతుదారులు మాత్రం నామినేషన్లు వేశారు. ధర్మవరం చెరువుకు అధ్యక్షులుగా రేనాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీదేవి, గొట్లూరు చెరువు అధ్యక్షులుగా నీరుగంటి చంటన్న, ఉపాధ్యక్షులుగా కురుము నారాయణ, రేగాటిపల్లి చెరువు అధ్యక్షులుగా కొండా రెడ్డి, ఉపాధ్యక్షులుగా సాంబశివారెడ్డి, చింతలపల్లి చెరువు అధ్యక్షులుగా పెద్ద కాటమయ్య, ఉపాధ్యక్షులుగా తిప్పా నాయుడు, పోతుకుంట చెరువు ప్రెసిడెంట్గా లక్ష్మన్న, ఉపాధ్యక్షులుగా గవ్వల నారాయణ, రావులచెరువు అధ్యక్షులుగా లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షులుగా సాకే రాజమ్మ, సీసీ కొత్తకోట చెరువు అధ్యక్షులుగా నారపరెడ్డి, ఉపాధ్యక్షులుగా పెద్దిరెడ్డి, కటికిద్దపల్లి చెరువు అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా నారాయణమ్మలు, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అనంతరం టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరి, మాజీ ఎంపీపీ కునుతూరు వేణుగోపాల్ రెడ్డి, జి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి విజయసారధి, ఏగినాటి రమణ, పివెంకటేష్, జంగం నరసింహులు, రాఘవరెడ్డి, విజయ్ చౌదరి ఎన్నికైన వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరాముకు మండల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశాంతంగా ధర్మవరం చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అతి పెద్ద రెండవ చెరువుగా ప్రఖ్యాతిగాంచిన ధర్మవరం చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల అధికారులు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో తెదేపా, జనసేన బలపరిచిన ఆరు మంది మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మవరం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షునిగా రేనాటి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షురాలిగా బి.లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సభ్యులుగా నబిరసూల్,దేవత కృష్ణమూర్తి, గోరకాటి చిన్న మల్లేశ్వర్ రెడ్డి, జనసేన బలపరిచిన ఆకుల లింగమయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అంధుల ఉద్యోగుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ అందుల ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్, జనరల్ సెక్రెటరీ రాము కోశాధికారి కాజా పీరా తెలిపారు. శనివారం పట్టణంలోని ఎన్జీవో హెూములో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా ఎన్జీవో పెన్షనర్ల ధర్మవరం పట్టణ అధ్యక్షుడు చలపతి హాజరయ్యారు. అనంతరం చలపతి మాట్లాడుతూ అంధుల సంక్షేమ సంఘానికి మా వంతుగా సహాయ సహకారాలను తప్పక అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో అంధుల ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి, పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా విశ్వనాథ్, జనరల్ కార్యదర్శిగా రాము, కోశాధికారిగా కాజా పీరా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి, రంగప్ప, అసోసియేషన్ కార్యదర్శిగా గిరిజమ్మ ఎంపికయ్యారని తెలిపారు.

జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల కొరకు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల-తారకరామాపురం గుట్ట కింద పల్లి లో ఈనెల 17వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జేవి. సురేష్ బాబు, జిల్లా నైపుణ్య అధికారి బి.హరికృష్ణ తెలిపారు. మూడు కంపెనీల కొరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ,డిప్లమా, డిగ్రీ ,పీజీ పూర్తి చేసి 18 నుంచి 30 సంవత్సరాల లోపు ఉన్నవారు మాత్రమే అర్హులని జరిపారు. నెలకు రూ.15వేలనుండి రూ.25వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు అనంతపురం జిల్లా, శ్రీ సత్య సాయి జిల్లా, బెంగళూరులలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9182288465కు సంప్రదించాలని తెలిపారు.

ముగిసిన సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలో నాలుగు సాగునీటి సంఘాలకు ఎన్నికలు శనివారం అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ల స్థానాలకు నామినేషన్లు స్వీకరించారు. పోటీలో ఎవరూ ముందుకు రాకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. బుక్కపట్నం చెరువుకు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా బసన్న గారి నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బుక్కపట్నంకు చెందిన సంజీవ రాయుడు, నలుగురు డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. కే.లోచర్ల సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గంగాద్రి, ఉపాధ్య క్షులుగా పెద్దన్న, మైల సముద్రం చెరువు సంఘం అధ్యక్షులుగా అశ్వత నారాయణ, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, మైలేపల్లి చెరువు సంఘం అధ్యక్షులుగా అయ్యప్పగారి కిష్టప్ప, ఉపాధ్యక్షుడిగా వెంకటమ్మ, ఈ చెరువుకు రెండు డైరెక్టర్ స్థానాలకు ఒక్కొక్క కాలువకు ఒక ఓటర్ ఉన్నందున ఎన్నికలు నిర్వహించలేదు. తహసీల్దార్ నీలకంఠారెడ్డి, ఎంపీడీవో నటరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 15, డిసెంబర్ 2024

ఉరుసు భక్తాదులకు భోజన వసతి కల్పించిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణ కేంద్రంలో ప్రసిద్ధ గాంచిన బాబయ్య స్వామి 752 వ ఉరుసు సందర్భంగా విచ్చేసిన భక్తాదులకు గత 13 సంవత్స రాలుగా హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద దూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ అందరికీ ఉచిత తాగునీటి సరఫరా పథకాన్ని ట్రా క్టర్ల ద్వారా సరఫరా చేస్తూ విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తన సొంత ఖర్చులతో త్రాగునీరు, భోజన వసతి, ఏర్పాటు చేస్తున్నామని, స్వామివారి ఎంతో నమ్మకంతో చాలా దూరపు ప్రాంతపు నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు, మంత్రితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

టోల్ గేట్ వద్ద కల్వర్టు నిర్మించేరా?

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల పరిధిలోని ఒడ్డుపల్లి సమీపంలో టోల్‌గేట్ వద్ద కల్వర్టు నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ప్రమాదకరంగా కనిపిస్తోంది. గత ఐదేళ్ల క్రితం టోల్గేట్ ప్రారంభించిన అధికారులు టోల్‌గేట్ వద్ద ఇరువైపులా రహదారి నిర్మాణం పూర్తి కాకున్న టోల్ ఫీజ్ మాత్రం వసూలు చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ద్విచక్ర వాహనదారులు రహదారికి దక్షిణం వైపున రాకపోకలు సాగించారు. ఇప్పుడు ఉత్తరం వైపున కొంత రోడ్డు వేయడంతో ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది లేకుండా సాగిపోతున్నాయి. అయితే టోల్‌గేట్ పడమర దిశన కల్వర్టు నిర్మాణం చేపడితే తప్ప సంపూర్ణంగా రోడ్డు నిర్మాణం పూర్తి కాదు. కోర్టులో పెండింగ్ ఉందని కొంతకాలం రోడ్డు నిర్మాణం వాయిదా వేస్తూ వచ్చారు. ఇప్పుడు రోడ్డు నిర్మాణం కొంత పూర్తి అయిన కల్వర్టు మాత్రం నిర్మాణానికి నోచుకోలేదు. కలువటు వద్ద ప్రమాద సూచికలకు బదులు బట్ట పేలికలు కట్టారు. టోల్ ఫ్రీజ్ వసూలు చేసే దానిలో ఉన్న శ్రద్ధ కల్వర్టు నిర్మాణం పట్ల, రహదారి పూర్తిస్థాయిలో నిర్మించేందుకు ఎందుకు కాలయాపన చేస్తున్నారని వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో ఈ పెండింగ్ పనుల పట్ల దృష్టి సారించనేలేదని ప్రస్తుత ప్రభుత్వం ఇకనైనా టోల్‌గేట్ వద్ద పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో 15 సాగునీటి స్థానాలు ఏకగ్రీవం.

15న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిందన సభ

విశాలాంధ్ర-పుట్టపర్తి : నియోజకవర్గంలో జరిగిన 15 సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు 15 స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన 15 మంది అధ్యక్షులతోపాటు ఉపాధ్యక్షులను డైరెక్టర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ తరపున గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ,డైరెక్టర్లు కు ఎమ్మెల్యే చేతుల మీదుగా పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అభినందన సభ ఏర్పాటు చేసినట్లు నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి సాగునీటి సంఘం ఎన్నికల్లో ఎన్నుకోబడిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరూ హాజరుకావాలని కోరారు.

నేటి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని ప్రాంతాల్లో నేడు పలు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు ఏఈఈ శివప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హంపాపురం సబ్ స్టేషన్ లో నిర్వహణ పనులను చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో హంపాపురం, రామనేపల్లి, గంగలకుంట, గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు, అయ్యవారిపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: స్థానిక పిన్నేపల్లి రోడ్డులో ఉన్న చవ్వా అశ్వత్థమ్మ వృద్ధాశ్రమంలో శనివారం కడప ఇందిరానగర్‌లో నివా సం ఉంటున్న దాతలు శంకర్‌స్వామి మూడవ వర్ధంతి సందర్భంగా భార్య భాగ్యలక్ష్మి వృద్ధులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్‌స్వామి భార్య భాగ్యలక్ష్మి, కూతుర్లు అనిత, సాయిలత, మనవరాలు రోహిణి తదితరులు ఉన్నారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్, ఆలయాల దగ్గర గల యాచకులకు శ్రీ సత్యసాయి సేవా సమితి సుబ్బదాసు భజన మందిరం ఎన్టీఆర్ సర్కిల్ వారు 50 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పుట్టపర్తి సత్యసాయిబాబా ఆశీస్సులతో తాము పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం, అల్పాహారం లాంటి కార్యక్రమాలను దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చలికాలం ఉన్నందున యాచకులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని తృప్తిని ఇచ్చిందని తెలిపారు. మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి వ్యక్తి తన వద్ద ఉన్న దానిలో కొంతవరకు దాన కార్యక్రమం నిర్వహించడం వల్ల మానవత విలువ పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

17వ తేదీ సన్మాన కార్యక్రమం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 17వ తేదీ కొత్తచెరువులోని దర్గా కాలనీలో పెన్షనర్ల భవనంలో సీనియర్ పింఛనుదారులకు, అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి నాగార్జున శెట్టి, తెలిపారు. కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, మండలాల్లోనే యూనిట్ సభ్యులందరూ హాజరు కావాలని వారు కోరారు.

జాతీయ మెగాలోక్ ఆదాలత్‌లో కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ఆవరణ నందు జాతీయ లోక్ అదాలత్ వాసుదేవన్ చైర్మన్ కం సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ పెనుకొండ ఆధ్వర్యంలో నిర్వహించా రు, బుజ్జప్ప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ముజీబ్ పసపల సయ్యద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిలతొ కలసి శనివారం కోర్టు ప్రాంగణంలో కేసుల పరిష్కారంలో భాగంగా 93 క్రిమినల్ కేసులు, 26 ఎక్సైజ్ కేసులు, 03 మెయింటెనెన్స్ కేసులు,07 ఎన్ ఐ యాక్ట్ కేసులు , 12 సివిల్ కేసులు, జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ కోర్టు 42 పి ఎల్ సి కేస్ ఒకటి మొత్తం 184 కేసులు పరిష్కరించడం అయినాయి, ఈ కార్యక్రమనందు ముఖ్య అతిథులుగా బార్ ప్రెసిడెంట్లు మదన్మోహన్ రెడ్డి, మరియు బి శ్రీనివాసులు, పరిష్కారం చేసినారు ఈ కార్యక్రమం యందు కక్ష దారులు పాల్గొని తమ కేసులు పరిష్కారం అయినందుకు ఆనందం వ్యక్తం చేశారని కోర్టు సిబ్బంది తెలిపారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందన

విశాలాంధ్ర-రొళ్ల : మండల పరిధిలోని రత్నగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత శ్రీహరిప్రసాద్‌ను శనివారం అకాడమిక్ మానిటరింగ్ అధికారిణి కల్పన తన ఉత్తమ ప్రతిభను చూసి వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ తాను స్వీయ రచన చేసిన చారిత్రక ప్రదేశమైన లేపాక్షి వైభవం పాటను హరిప్రసాద్ పాడి వినిపించి ఆనందింపజేశారు. ఈ సందర్భంగా అధికారిని కల్పన గారు మాట్లాడుతూ చారిత్రక ప్రదేశమైనా లేపాక్షి పాట హరిప్రసాద్ స్వీయ రచన చేయడం చాలా సంతోషకరమని అది అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నా నని వివరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

మంచు తుంపర..సౌందర్య తెర

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాళ్‌లో శనివారం పొగమంచు అందాలు అలరించాయి. వేకువజామున నుంచి దట్టమైన పొగమంచు మండలాన్ని కప్పేసింది. ఉదయం 9.25 గంటల వరకు మండల వ్యాప్తంగా సూర్యుడు కనిపించలేదు. జనం బయటకు రావడం గగనమైంది. చల్లని గాలితో కూడిన పొగమంచును ప్రజలు ఆస్వాదించారు. కళ్యాణదుర్గం-బళ్లారి రహదారిపై వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది. పగటి పూటే వాహనాలు లైట్లు వేసుకుని వెళ్లాల్సి వచ్చింది.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న హసీనాకు శనివారం టీడీపీ మండల కన్వీనర్ రంగరెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శెట్టిపల్లి గ్రామంలో హసీనా మహ్మద్రఫీ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే బాధితురాలికి రూ 10 వేలు ఆర్థికసాయం చేశారు.

పిన్నేపల్లి సాగునీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-యాడికి: మండలం పిన్నేపల్లిలో శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ముందుగా ఆయకట్టు రైతులు ఆరుగురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన డైరెక్టర్లు . విశ్వేశ్వరరావు, నాగేష్, పెద్ద కిష్టయ్య, మహేశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, రాముడు తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన ఆరుగురిలో అధ్యక్షునిగా విశ్వేశ్వరరావును ఉపాధ్యక్షునిగా పుల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఆయకట్టు కింద ఉన్న భూములకు ప్రతి సంవత్సరం నీళ్లు వచ్చేటట్టు పాటు పడతామన్నారు. ప్రతి సంవత్సరం చెరువు మరమ్మత్తులు, పూడికతీత వంటి పనులు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎన్నికైన వారిని మండల కన్వీనర్ రుద్రమ నాయుడు శాలువా పూలదండలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నరసింహ చౌదరి,సూర్యనారాయణ, రామానాయుడు, తాండ్రవిక్రం, నీలకంఠారెడ్డి, నరసింహులు, సూరి, తదితరులు పాల్గొన్నారు.

బి యాలేరు సాగునీటి సంఘం ఎంపిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామ చేరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికైన అభ్య ర్థులు చైర్మన్గా బండి ముసలన్న, వైస్ చైర్మన్‌గా గారమిద్ది సాలప్ప ఎన్నుకో బడ్డారు. డైరెక్టర్లు బండి శంకరయ్య, జోగి నాగమునెమ్మ, ఆరంచెరువు గోపాల్ మ్యాస లక్ష్మీదేవిలను ఎన్నుకున్నారు. ఎంపీడీవో లక్ష్మీనరసింహ ఎంపికైన వారితో ప్రమాణస్వీకారం చేయించారు.

రథం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నూతన రథం నిర్మాణానికి ఉరవకొండ పట్టణానికి చెందిన సల్లాపురం రామన్న, హనుమక్క జ్ఞాపకార్థం వారి కుమారుడు సల్లాపురం ప్రసాద్ రూ,10116 రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు.

అమరాపురంలో 14 చెరువుల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండలంలోని 14 గ్రామాల చెరువుల సర్పంచ్ ఉప సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో ఎలాంటి పోటీలు లేకుండా సామరస్యంగా గ్రామస్తులు ఏకమై ఏకగ్రీవం చేసుకున్నారు. ఆయకట్టు చెరువు కింద ఉన్న రైతులు మరియు అధికారులు కలిసి ఎన్నికలను జరుపుకొన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా ముగించారు. అధ్యక్షులుగా అరుణ, ఉపాధ్యక్షుడిగా %+% విద్యాసాగర్ శివరం చెరువు అధ్యక్షునిగా వీరమల్లప్ప ఉపాధ్యక్షులుగా కేంచమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అదేవిధంగా నాగోన హల్లి చెరువాయి కట్టు అధ్యక్షునిగా మధుసూదన్ ఉపాధ్యక్షులుగా నారాయణప్ప, చెరువు ఆయకట్టు అధ్యక్షులుగా ఉపాధ్యక్షులు గా ఎన్నికయ్యారు.

పెండింగ్ మెస్ చార్జీలను విడుదల చేయాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర-పెనుకొండ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఎస్సీ,బీసీ ఎస్టీ మైనారిటీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర,ఏఐఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని కోరారుపెనుకొండ లోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ నివాసంలో వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వసతి గృహాలు 2733 ఉన్నాయి. వీటిలో 3,13,695 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్న వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో, నెల నెల ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రతి నెలా అప్పులు చేసి హాస్టల్స్ నిర్వహించడం వార్డెన్లకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత విద్యా సంవత్సరం మూడు నెలల వరకు కొన్ని హాస్టల్స్ కు బిల్లులు విడుదల కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభమ వుతున్న నేపథ్యంలో హాస్టల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ సీట్లు, మూడు జతల యూని ఫాము, ప్లేట్లు పెట్టెలు, బకెట్లో మగ్గులు కూడా అందించాలని, హాస్టల్ ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పక్కా రాష్ట్రం తెలంగాణలో లాగా ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు 2500 మెస్ చార్జీలు పెంచి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లు వెంటనే విడుదల చేసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు అప్పుల బాధలనుండి ఉపశమనం కల్పించాలని కోరారు. స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో మెస్ బిల్లులు విడుదలకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించ కపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు జగదీష్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహొబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి భూమి పూజ

:పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం లత్తవరం గ్రామపంచా యతీ పరిధిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొండ దారి నుండి సచివాలయం రస్తా వరకు నూతన రోడ్డు నిర్మాణానికి శనివారం టిడిపి నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామం మాజీ సర్పంచ్ గోవిందప్ప మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో 240 మీటర్ల సిసి రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్,రాజేష్, మోహన్, హనుమంతు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త మృతికి నివాళులర్పించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చంద్రగిరి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామాంజన రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు, ఆయనతోపాటుగా ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన సాగు నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని పెడబల్లి, ధనియాని చెరువు, వంకమద్ది చెరువుల సాగు నీటి సంఘం ఎన్నికలు శనివారం ముగిశాయి. ఈ ఎన్నికలకు హెచ్ఎన్ఎస్ఎస్ ఏఈ మహేష్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. పెడబల్లి నీటి సంఘానికి అధ్యక్షుడిగా పి రాజశేఖర్, ఉపాధ్యక్షునిగా బి.జయచంద్రారెడ్డి,ధనియానిచెరువుకు పోరెడ్డి గోవిందమ్మ అధ్యక్షులుగా, సామల ఈశ్వరమ్మ ఉపాధ్యక్షులుగా,వంకమద్ది సంఘానికి అధ్యక్షులుగా యనుగొండ లక్ష్మినర్సు, ఉపాధ్యక్షులుగా పేటేటి నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వలి బాషా తన సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని పెద్దన్నవారిపల్లి, పులిగిం డ్లపల్లి, కుర్లి పంచాయతీలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి మూడు చోట్ల టిడిపి మద్దతుదారులను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎద్దన్నవారిపల్లి పంచాయతీలోని కొత్తచెరువు కు అధ్యక్షుడిగా కొవ్వూరు రాజారెడ్డి, కుర్లి పంచాయతీలోని తంబళ్లపల్లి చెరువుకు అధ్యక్షుడుగా ఓ పెద్ద వెంకటరామిరెడ్డి, పులిగిండ్లపల్లి చెరువు అధ్యక్షుడిగా శ్రీరాములను ఏకీగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షులను ఈసీ నెంబర్లను ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై నరసింహుడు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎంపీడీవో రామా నాయక్ ఎన్నికల విధి విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు షాదాబ్, వీఆర్వోలు, వీఆర్ఏలు పంచాయతీ కార్యదర్శులతో పాటు తెలుగుదేశం మండల కన్వీనర్ ముబారక్, శంకర, శ్రీరామ్ నాయకులు మాజీ ఎంపీపీ లు మనోహర్ రెడ్డి, విజయ రెడ్డి మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ వీర భార్గవ్ రెడ్డి,కొండారెడ్డి, శ్రీశైలం రమణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును పరిశీలించిన తహసీల్దార్

విశాలాంధ్ర - అగళి : మండలంలోని మధు డి గ్రామంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్ ను తహసీల్దార్ సుబ్బారావు స్థానిక టీడీపి నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలోని రోడ్డులకు సీసీ రోడ్డు లు నిర్మించడం తో మహర్దశ వచ్చిందని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ చంద్రశేఖర్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెంచు యాదవ్,బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పే స్వామి,తదితరులు ఉన్నారు.

బాబయ్య స్వామికి మొదటి గంధం సమర్పించిన సజ్జాద్ బాబా

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో వెలసిన శ్రీ బాబయ్య స్వామి దర్గాకు బాబయ్య స్వామి పూర్వికులు కే ఎస్ ఎస్‌బి సజ్జద్ బాబా మొదటి గంధాన్ని స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు, ఆయన గంధము తీసుకొని వెళ్లేటప్పుడు పకీర్ల వాయిద్యాలు, డ్రమ్ము చప్పట్లతో, భారి ఊరేగింపుతో పోలీసులు బందోబస్తు మధ్య దర్గాలో బాబాయి స్వామి సమాధికి గంధాన్ని సమర్పించారు.

బాబయ్య దర్గాను సందర్శించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో బాబయ్య దర్గా ఉరుసు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, పెనుకొండ మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.